# చట్టాలపై అవగాహన

**గుండాల, నవంబర్ 06 ప్రభాతవార్త :** ఆలేరు కోర్టు పరిధిలో జిల్లా జడ్జి బాలబాస్కర్ ఆదేశానుసారం చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్యారాలీగల్ వాలెంటీర్ కునగల్ల మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయం కోర్టు ద్వారా ఎలా పొందాలో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బహుజన వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిపురం దశరథ, ప్రెస్‌క్లబ్ ప్రతినిధి ఆవుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ సంబురాలు

**మోటకొండూర్, నవంబర్ 06 ప్రభాతవార్త :**



మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆద్వర్యంలో టాపాకాయలు పేల్చి, మిటాయిలు పంచుకుని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరబోయిన నర్సింహులు యాదవ్, బాల్ద లింగం, అనంతుల జంగారెడ్డి, మల్లేశం మిత్ర, గందమల్ల మదు, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద సిద్దులు, భూమండ్ల నరేందర్, సింగిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ల ప్రశాంత్‌రెడ్డి కుటుంబానికి ఆరిక సహాయం

**మోటకొండూర్, నవంబర్ 06 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నాంచారిపేట గ్రామానికి చెందిన పైళ్ల ప్రశాంత్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా ప్రశాంత్‌కు కొడుకు, కూతురు ఉన్నారు. విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన స్వంత నిధులతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి ఆద్వర్యంలో రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. అదేవిదంగా ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుర్రాల సాయిమల్లు కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శర్మ, పైళ్ళ విటల్‌రెడ్డి, నాంచారిపేట సర్పంచ్ పైళ్ల వినోద సుదాకర్‌రెడ్డి, బిక్షపతి, పైళ్ళ సుదర్శన్‌రెడ్డి, రాములు, గందమల్ల జహంగీర్, మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**వలిగొండ, నవంబర్ 06 ప్రభాతవార్త :**

మండలంలోని గోకారం గ్రామ శివారులో గల మూసి నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దెండ్యాల ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలించినట్లైతే దాడులు చేసి పట్టుకుని శిక్షిస్తామని ప్రభుత్వ అనుమతితో ఇసుకను తరలించాలన్నారు.

# టిఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు

**వలిగొండ, నవంబర్ 06 ప్రభాతవార్త :**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడంతో ఆదివారం టిఆర్ఎస్ మండల శాఖ ఆద్వర్యంలో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి మిటాయి పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, పాండు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రవీంద్ర, సత్యనారాయణ, ప్రభాకర్, రాములు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ

**భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 06 ప్రభాతవార్త :**



మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం పట్ల పురపాలక కేంద్రంలోని నేతాజి చౌరస్తా వద్ద ఆదివారం టిఆర్ఎస్ పట్టణ, మండల శాఖ ఆద్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతాజి చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అద్యక్షులు సీత వెంకటేశం, ప్రదాన కార్యదర్శి గునిగంటి మల్లేశం, సీత శ్రవన్, చింతకింది కిరణ్, గుండు మదు, జింకల యాదగిరి, అంకం యాదగిరి, అంకం పాండు, శ్రీనివాస్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోట పుష్పలత జన్మదిన వేడుకలు

**భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 06 ప్రభాతవార్త :**



పోచంపల్లి జెడ్పిటిసి కోట పుష్పలత జన్మదిన వేడుకలను ఆదివారం టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని కోట పుష్పలత ఇంటిలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఫోరం అద్యక్షులు బత్తుల మాధవి శ్రీశైలం, శివారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మంజులా మహిపాల్‌రెడ్డి, ముక్కెర్ల మహిపాల్‌రెడ్డి, సుదాకర్‌రెడ్డి, మాదవరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా గొప్పదానం రక్తదానం

**కోదాడ రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త**



అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని ఎదుటి వారి ప్రాణాలను కాపాడడం భగవంతునితో సమానమని శ్రీ చైతన్య పాఠశాల రీజియన్ ఇంచార్జ్ దండా వెంకటయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో శ్రీ చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు ఝాన్సీ లక్ష్మీభాయి 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని విదురా బ్లడ్ బ్యాంక్ ఖమ్మం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు చదువుతో పాటు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా సామాజిక స్పృహను కలిగించడం గర్వించదగ్గ విషయమన్నారు. చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు జన్మదినం సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ బండారు శేషుబాబు,అట్లూరి వీరారెడ్డి, గోపాలస్వామి, డీన్ నరసింహారావు, చంద్రశేఖర్, ఫ్లోర్ ఇంచార్జి నిగిడాల సురేష్, అకౌంటెంట్ శ్రీనివాస్‌రెడ్డి, మాణిక్యం, సలీం, జానీ, నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

**కోదాడ టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త**



ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించే పిడిఎస్‌యు జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాలను ఆదివారం స్థానిక ఎంఎస్ కళాశాలలో ఆదివారం ఆహ్వాన సంఘం జిల్లా అధ్యక్షుడు రాయపూడి చిన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెగువేరా, భగత్‌సింగ్‌ల సాహస చైతన్య స్ఫూర్తితో జార్జి, జంపాల అందించిన పోరాట విజ్ఞానంతో పిడిఎస్‌యు పరవళ్లు తొక్కుతుందన్నారు. ఐదు దశాబ్దాలు కావస్తున్న పిడిఎస్‌యు విద్యార్థి పోరాటాల్లో అగ్రభాగాన నిలబడిందన్నారు. చదువుతూ పోరాడుతూ అమ్మానాన్నల జీవన పోరాటంలో భాగమవుతున్నామన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక ఉద్యమాల్లో నుండి పుట్టి బతకాలంటే చావడం నేర్చుకో అడుగడుగునా పోరాడడం నేర్చుకో అనే నినాదమే మా ఊపిరి అన్నారు. నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ, శాస్త్రీయ విద్యా విధానం లక్ష్యం కోసం పిడిఎస్‌యు తన ఉద్యమాలను మరింత తీవ్రతరం చేయడానికి గతాన్ని సమీక్షించుకుని వర్తమాన ఉద్యమ కర్తవ్యాలను నిర్దేశించుకొనుటకు మహాసభలు జరుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాపర్తి రామనర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం, జిల్లా నాయకులు బడుగుల సైదులు, పోలేబోయిన కిరణ్, మాలోతు చందర్‌రావు, రవి, మూర్తి, వెంకటేష్, సాయి, యశ్వంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగవైభవంగా సాముహిక వ్రతాలు

**భువనగిరి, నవంబర్ 06 ప్రభాతవార్త :**



హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్ భువనగిరి కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం త్రయోదశి రోజున అంగరంగ వైభవంగా సాముహిక సత్యనారాయణ వ్రతాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెలిదే వెంకటేష్, మాజి చైర్మన్ మంచాల ప్రభాకర్, అద్యక్షులు నూనె వెంకటేశ్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చామ రవీందర్, ప్రముఖ వ్యాపారవేత్త కూరెళ్ల విశ్వం, కుకుటపు వెంకన్న, పత్తి హరిశంకర్, ఆలయ కమిటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ

**గుండాల, నవంబర్ 06 ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల్లో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడంతో టిఆర్ఎస్ మండల కమిటి ఆద్వర్యంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు ఎండి.ఖలీల్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొట్టి కెసిఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పనులకు ప్రజలు పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా బానాసంచాలు పేల్చుతూ మిటాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి సంగి వేణుగోపాలు, నాయకులు ఇమ్మడి దశరథ, బాల్‌రెడ్డి, అంజిరెడ్డి, శోభన్‌బాబు, రంగారెడ్డి, అనీల్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం వరి కోతలు ప్రారంభం

**నడిగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త**



మండలంలో వానాకాలం వరి కోతలు ప్రారంభయ్యాయి. గత రెండు రోజులుగా బోర్లు, బావులు, ఎడమ కాలువ కింద ముందుగా సాగు చేసిన వరి పొలాలను కోస్తున్నారు. ఆయకట్టు లేని గ్రామాలైన బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, కేశవాపురం, నడిగూడెం గ్రామాల్లో బోర్లు, బావుల కింద జూలై నెలాఖరులోనే వానాకాలం వరి సాగు చేయగా కోతకు రావడంతో వరి కోతలు ముమ్మరం చేశారు. అదే విధంగా ఎడమ కాలువ కింద ముందుగా సాగు చేసిన వరి పైర్లు కోస్తున్నారు. ఈసారి యంత్రాలను విరివిగా వాడుతున్నారు. కూలీలతో వరి కోతలు ఒకటి, రెండు చోట్ల మినహా మరెక్కడా కోయించడం లేదు. మరో వారం రోజుల్లో పూర్తి స్థాయిలో వరి కోతలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది వాతావరణంలో మార్పు, అధిక వర్షాల కారణంగా వరి పైర్లకు తెగుళ్ల సోకి రైతులు తీవ్రంగా నష్టపోయారు. తెగుళ్ల అదుపులోకి రాకపోవడంతో పంట దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వానాకాలం వరి కోతలు మాత్రమే ప్రారంభించారు. ఎండిన తరువాత పంట నూర్పిడి చేసే కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ఏడాది వానాకాలంలో చెరువుల కింద సైతం వరి సాగు పెద్ద మొత్తంలో చేశారు. వర్షాలకు చెరువులు జలకళ సంతరించుకోవడంతో చెరువుల కింద నిర్దేశించిన ఎకరాల్లో వరి సాగు చేసి అదునులో వరి కోతలకు శ్రీకారం చుట్టారు. మరో 10 రోజుల్లో అన్ని చోట్ల వరి కోతలు ప్రారంభం కానున్నాయి. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు. తెగుళ్ల కారణంగా ఈ ఏడాది పంట దిగుబడి తగ్గింది. ఎకరానికి 40 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుందని ఆశించిన రైతులకు కేవలం 30-35 బస్తాల ధాన్యం మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు అంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో రైతులు నష్టపోతున్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు

**నడిగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త** మునుగోడులో టిఆర్ఎస్ గెలుపొందేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్దే ప్రధాన కారణమని మునుగోడు ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రజలు కృషి చేశారన్నారు. అహంకారానికి, ఆత్మగౌరవానికి జరిగిన పోటీలో ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి ఆత్మగౌరవాన్ని కాపాడారన్నారు. నడిగూడెం గ్రామశాఖ టిఆర్ఎస్ అధ్యక్షుడు కాసాని పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి భోనగిరి ఉపేందర్, నాయకులు జలీల్ టిఆర్ఎస్ గెలుపొందడం పట్ల హర్షం ప్రకటించారు. మండలంలోని రామాపురం గ్రామంలో మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు పట్ల విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

# గొల్ల కురుమలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**మునగాల, నవంబర్ 6 ప్రభాతవార్త**




గొల్ల కురుమలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుండాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘ జిల్లా అధ్యక్షుడు కడం లింగయ్య అధ్యక్షతన పబ్లిక్ స్కూల్‌లో జరిగిన మండల సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గొల్ల కురుమలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఇంకా వెనుకబడి ఉన్నారన్నారు. సామాజికంగా వివక్షతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలు, మేకల పెంపకందారులకు రాష్ట్ర వ్యాప్తంగా నగదు బదిలీ చేయాలని 50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపరులకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, డిడిలు లేకుండా నగదు బదిలీ చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ సొసైటీలో సభ్యులుగా చేర్చుకోవాలని, గొర్రెలకు పథకం అమలు చేయాలని, మరణించిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను సొసైటీలో చేర్చి ఆ పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రతి సొసైటీకి పది ఎకరాలు మేత భూములు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, గడ్డం ఉపేందర్, ఎల్లావుల వెంకన్న, అమరబోయిన మట్టయ్య, గడ్డం వెంకన్న, రామకృష్ణ, బత్తుల మధు, సారిక పెద్ద లింగయ్య, మేకల వీరబాబు, దాసరి కోటిలింగం, సతీష్, మంగయ్య, లొడంగి వెంకయ్య, వీరబోయిన సైదులు, మల్లయ్య, గౌని శ్రీను, ముంత లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

**చిట్యాల, నవంబర్ 6 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ విజయంతో చిట్యాల మున్సిపాలిటీలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, చిత్రగంటి ప్రవీణ్, దాసరి నరసింహ, ఎండి మోబిన్ , మిత్రపక్ష నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఎస్‌కె షరీఫ్, బొలుగూరి లింగయ్య, టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో టిఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు

**మర్రిగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త**



మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం పట్ల మండల వ్యాప్తంగా టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసుకుంటూ విజయోత్సవాలను నిర్వహించారు. మండల పరిధిలోని యరుగండ్లపల్లి గ్రామంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్ ఆధ్వర్యంలో విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్, దళిత బంధు కమిటీ సభ్యులు లఫంగి నర్సింహ, కొట్టం శివయాదవ్, హరికృష్ణ, ఎండి రజాక్, ఆయా గ్రామాల టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో అల్లాడుతున్న దొరకుంట

**రోజు రోజుకు పెరుగుతున్న కామెర్ల భాదితులు**

**కోదాడ రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త** మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో అనారోగ్య సమస్యలతో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇటీవల కాలంలో చిన్న వయస్సులోనే ఇద్దరు యువకులు చూస్తుండగానే కామెర్ల సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డారు. మరొక మహిళ రోజూ అందరితో కలిసి తిరుగుతూనే అనుకోకుండా అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం గ్రామంలో మరొక ఇద్దరు యువకులు కామెర్ల సమస్యలతో భాదపడుతూ ఒకరు కోదాడ ఆసుపత్రిలో చికిత్స పొందగా మరొకరి పరిస్థితి తీవ్రంగా ఉందంటూ మెరుగైన చికిత్స కొరకు హైద్రాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అంతే కాకుండా గ్రామంలో అనేక మంది జ్వరంతో, ఇతర అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు మృత్యువాత పడడం అనేక మంది ఆసుపత్రుల పాలు కావడంతో గ్రామంలో ఏ సమయంలో ఎవరికి ఏమి జరుగుతుందో అనుకుంటూ గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామంలో సరఫరా అవుతున్న మంచి నీటిలో అధిక శాతం ఫ్లోరైడ్ ఉండడం కూడా ఒక కారణమని పలువురు పేర్కొంటున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి గ్రామంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎఐటియుసి మండల నూతన కమిటీ ఎన్నిక

**మునగాల, నవంబర్ 6 ప్రభాతవార్త**

ఎఐటియుసి మండల నూతన కమిటీని మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనంలో నిర్వహించిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీను తెలిపారు. ఆదివారం స్థానిక స్మారక భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎఐటియుసి మండల గౌరవ అధ్యక్షుడిగా జక్కుల గురుమూర్తి, మండల అధ్యక్షుడిగా జక్కుల వీరశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సారెడ్డి రాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షులుగా కరుణాకర్, నారగోని గోపి, ఉపేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎస్. మహేష్, ఎస్‌కె షబ్బీర్, తంగెళ్ల శ్రీను, కోశాధికారిగా గోపాలకృష్ణతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులతో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. మండల కమిటీ మండలంలో కార్మికవర్గ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీ ఇచ్చిన ప్రజా పోరాట కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సీతారాం, జక్కుల వీరశేఖర్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**నడిగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త** మండలంలో పలు గ్రామాల రహదారులపై ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంలో అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇరుకు రహదారులకు తోడు మూల తిరుగుళ్ల ప్రమాదకరంగా తయారయ్యాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీకొట్టుకునే పరిస్థితులు కనిపించాయి. ఎక్కడ చూసినా ప్రమాద హెచ్చరిక బోర్డులు కనిపించని పరిస్థితులు ఉన్నాయి. గతంలో ఏర్పాటు చేసిన బోర్డులు తుప్పు పట్టి విరిగిపోయాయి. అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు పేర్కొంటున్నారు. రత్నవరం, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం, కరివిరాల, కేశవాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలకు వెళ్లే రహదారులు సింగిల్ రోడ్లు కావడం, అడుగడుగునా మూల తిరుగుళ్ల ప్రమాదకరంగా మారడంతో ప్రయాణీకులు భయాందోళన చెందుతున్నారు. ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు సర్పంచ్‌లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో సూచించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది. అంతే కాకుండా వర్షాలకు రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరగడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు కంపచెట్లను కూడా తొలగించే విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే పలువురు విమర్శిస్తున్నారు. రోజు రోజుకు వాహనాల రద్దీ పెరిగిన నేపథ్యంలో గుబురుగా పెరిగిన కంపచెట్లను తొలగించి మూల తిరుగుళ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష పదవికి రాజీనామా

**మర్రిగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త** మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఓటమికి నైతిక భాద్యత వహిస్తూ మండల పరిధిలోని దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నక్క తిరుపతయ్య తన పదవికి, కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి పంపినట్లు తెలిపారు. పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినా తాను ఏ పార్టీలో చేరడం లేదని ఆయన ఆదివారం విలేకరులతో తెలిపారు.

# టిఆర్ఎస్‌కు కలిసొచ్చిన ఉభయ కమ్యూనిస్టుల పొత్తు

**మర్రిగూడ, నవంబర్ 6 ప్రభాతవార్త**

మునుగోడు ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు తెరలేపిన క్రమంలో అధికార టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని బరిలోకి దిగింది. ముఖ్యమంత్రి కెసిఆర్ పక్కా ప్రణాళిక, వ్యూహంతో ఎన్నికల్లో గెలిచేందుకు సర్వశక్తులు ఒడ్డారు. మునుగోడు ఉప ఎన్నిక నోటిఫికేషన్ రాక ముందు నుండే టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంస్థాగతంగా బలంగా ఉన్న ఉభయ కమ్యూనిస్టుల పార్టీల సహకారం తీసుకున్నారు. నియోజకవర్గంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండడంతో తమకు లాభిస్తుందని ముందుగానే ఊహించిన సిఎం కెసిఆర్ సిపిఎం, సిపిఐలతో పొత్తు కుదుర్చుకుని పోటీకి సిద్ధమయ్యారు. విస్తృత ప్రచారం, స్థానిక నాయకులతో పాటు అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు గ్రామాల ఇంచార్జి భాద్యతలను అప్పగించిన కెసిఆర్ తాను సైతం ఇంచార్జిగా వ్యవహరించి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు. ఏది ఏమైనా మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడానికి ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు ఎంతగానో దోహదపడిందని లేకపోతే ఇంత భారీ ఘన విజయాన్ని సాధించలేకపోయే వారిమని స్థానిక టిఆర్ఎస్ నాయకులు ప్రకటిస్తున్నారు.

# టిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**నాంపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన సందర్భంగా నాంపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. టిఆర్ఎస్ యువనేతల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అబివృద్ధి చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సత్తయ్య, దీపానాయక్, భాషానాయక్, ఈద శేఖర్, గౌరీకిరణ్, నక్క శేఖర్, రమేష్‌నాయక్, బాలాజినాయక్, పర్వతరెడ్డి, వినోద్‌నాయక్, నాంపల్లి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల మద్దతుతోనే మునుగోడులో టిఆర్ఎస్ విజయం: కూనంనేని

**మునుగోడు, నవంబర్ 6 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి ఓటమి ఒక్క రాజగోపాల్‌రెడ్డికే కాదు, నరేంద్ర మోదీకి చెంపపెట్టు లాంటి తీర్పు అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. హైద్రాబాద్‌లోని మగ్దూం భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే డబ్బులు ఉన్నాయి, భాజపా అండ ఉన్నందున గెలవొచ్చు అని భావించారన్నారు. ఇవాళ నైతిక విజయమని రాజగోపాల్‌రెడ్డి అంటున్నారని, మునుగోడులో బిజెపి ఓటమి, టిఆర్ఎస్ గెలుపు ప్రజాస్వామ్యానికి లభించిన విజయ ంగా మేము భావిస్తున్నామన్నారు. మునుగోడు ఫలితం బిజెపి వ్యతిరేక శక్తులన్నింటిని ఒకతాటిపైకి తీసుకురావడానికి దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు. బిజెపిని ఓడించే శక్తితో కలిసి పనిచేసేందుకు వామపక్షాలు సిద్దంగా ఉన్నాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిజెపిని తెలంగాణలో అడుగు పెట్టనివ్వకుండా చేస్తామన్నారు. కమ్యూనిస్టుల మద్దతుతోనే మునుగోడులో టిఆర్ఎస్ గెలిచిందన్నారు. బిజెపిని ఓడించేందుకు అందరం కలవాల్సిన అవసరం ఉందన్నారు.

# దేశ రాజకీయాల్లో కెసిఆర్ లాంటి నాయకుడు అత్యవసరం

**ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తాం**

**బిజెపి పతనానికి మునుగోడే నాంది అయ్యింది**

**మునుగోడు, నవంబర్ 6 ప్రభాతవార్త**

మునుగోడు ప్రజల రుణం తీర్చుకోవడానికి నా భాధ్యతగా పనిచేసి ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, బిజెపి పతనానికి మునుగోడే నాంది అయిందని, దేశ రాజకీయాల్లో కెసిఆర్ లాంటి నాయకుడు అవసరమని విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని ఆర్జాలబావి ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల విడుదల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రజలు కెసిఆర్‌పై పూర్తి విశ్వాసంతో ఉన్నారనడానికి మునుగోడు ఫలితమే నిదర్శనమన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని, మునుగోడు ప్రజల రుణం తీర్చుకోవడానికి భాధ్యతగా పనిచేస్తానని, టిఆర్ఎస్‌ను ప్రజలంతా ఆమోదిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ విజయంలో కీలక పాత్ర వహించిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు, వామపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా టిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. మునుగోడులో బిజెపి క్షుద్ర రాజకీయాలను ప్రజలు బండకేసి కొట్టారన్నారు. బిజెపికి తెలంగాణలో స్థానం లేదన్నారు.

# మునుగోడు గడ్డపై గులాబి జెండా

**11666 ఓట్ల మెజార్టీతో కూసుకుంట్ల బంపర్ విక్టరీ**
**కారు స్పీడుకి వాడిపోయిన కమలం**
**సిట్టింగ్ సీటు కోల్పోయిన కాంగ్రెస్**
**గులాబి పార్టీకి జైకొట్టిన ప్రజలు**
**నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**
**టిఆర్ఎస్‌కు ధీటుగా పోటీనిచ్చిన బిజెపి**
**డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్**

**మునుగోడు, నవంబర్ 6 ప్రభాతవార్త**

తెలంగాణలో ఉత్కంఠ రేపిన మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో వచ్చిన ఈ ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార టిఆర్ఎస్ పార్టీ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని రంగంలోకి దింపితే బిజెపి నుండి రాజగోపాల్‌రెడ్డి బరిలోకి దిగారు. మరోవైపు సిట్టింగ్ స్థానమైన కాంగ్రెస్ నుండి పాల్వాయి స్రవంతిరెడ్డి పోటీకి నిలిచింది. మూడు పార్టీల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అన్ని సర్వేలు వెల్లడించాయి. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలను నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావిలోని ఎఫ్‌సిఐ గోదాములో ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన కౌ ంటింగ్ సెంటర్‌లోని ఈవిఎంలను ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో మూడంచెల భద్రత ఏర్పాటు చేసి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించారు. మొతత ం 298 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓట్లను 15 రౌండ్‌లలో లెక్కించారు. తెలంగాణ వ్యాప్తంగా పొలిటికల్ హీట్ పెంచిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ సత్తా చాటింది. మొత్తం 15 రౌండ్‌లలో 2, 3వ రౌండ్‌లలో మినహా ఏ రౌండ్‌లోనూ బిజెపి ఆధిక్యం కనబర్చలేదు. 3వ రౌండ్ తరువాత ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం కనబర్చిన టిఆర్ఎస్ 15 రౌండ్‌లు ముగిసే సరికి 11666 ఓట్ల స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. మొత్తం 686 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాగా టిఆర్ఎస్ 228, బిజెపి 224, బిఎస్పీ 10, ఇతరులు 88 ఓట్లు సాధించారు. పోస్టల్ బ్యాలెట్‌లో టిఆర్ఎస్‌కు నాలుగు ఓట్ల ఆధిక్యం లభించింది. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి మునుగోడు సిట్టింగ్ స్థానం కాగా కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ గల్లంతైంది. మునుగోడు గెలుపుతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. ముందుగా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, నేడు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ వరుసగా గెలుపొందింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాను క్వీన్‌స్వీప్ చేసిన పార్టీగా కాంగ్రెస్ తరువాత టిఆర్ఎస్ నిలిచింది. మునుగోడులో సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ మూడవ స్థానానికి పడిపోయింది. ఈ ఉప ఎన్నికల్లో 2,41,805 ఓట్లకు గాను 2,25,192 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకుని 93.41 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌లో 59433 ఓట్లకు గాను 55678 ఓట్లు, సంస్థాన్ నారాయణపురంలో 36430 ఓట్లకు గాను 34157, మునుగోడులో 35780 ఓట్లకు గాను 33455 ఓట్లు, చండూరులో 33509 ఓట్లకు గాను 31333 ఓట్లు, గట్టుప్పల్‌లో 14252 ఓట ్లకు గాను 13452 ఓట్లు, మర్రిగూడలో 28309 ఓట్లకు గాను 25877 ఓట్లు, నాంపల్లిలో 33819 ఓట్లకు గాను 31240 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ప్రక్రియలో భాగంగా భాగంగా చౌటుప్పల్ మండలానికి మొదటి నాలుగు రౌండ్లు, సంస్థాన్ నారాయణపురం మండలానికి 4-6 రౌండ్లు, మునుగోడు 6-8, చండూరు మండలానికి 8-10, గట్టుప్పల్ మండలానికి 10-11, మర్రిగూడ 11-13, నాంపల్లి మండలానికి 13-15 రౌండ్లలో ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా లెక్కించారు. మునుగోడులో ఏడు మండలాలు ఉండగా 298 బూత్‌లు ఉన్నాయి. చౌటుప్పల్‌లో 68, నారాయణపురంలో 54, మునుగోడులో 44, చండూరులో 40, మర్రిగూడలో 33, నాంపల్లిలో 43, గట్టుప్పల్‌లో 16 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.

**టిఆర్ఎస్ దూకుడు:**

మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ దూకుడు కొసాగింది. మెల్లి మెల్లిగా తన మెజార్టీని










పెంచుకుంటూ పోయింది. 11వ రౌండ్ ముగిసే సరికి టిఆర్ఎస్ ఆధిక్యత 5వేలు దాటింది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తరువాత పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మొదలుకుని ఆధిక్యతను కనబర్చింది. మొదటి రౌండ్‌లో టిఆర్ఎస్ వెయ్యికు పైగా ఓట్ల ఆధిక్యతను కనబర్చింది. ఆ తరువాత 2, 3 రౌండ్‌లలో బిజెపి ఆధిక్యత సాధించడంతో సీన్ మారిపోతుందేమోనని చాలా మంది భావించారు. తరువాత 4వ రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు టిఆర్ఎస్ ఆధిక్యత కొనసాగుతూ వచ్చింది. క్రమక్రమంగా ఆధిక ్యతను పెంచుకుంటూ చివరకు టిఆర్ఎస్ 11666 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది.

**డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్:**

మునుగోడు ఉప ఎని ్నకల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ కోల్పోయింది. పార్టీ తరపున పాల్వాయి స్రవంతి బరిలోకి దిగగా ఆమె ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. కాంగ్రెస్ పార్టీకి మునుగోడు సిట్టింగ్ స్థానం కావడం గమనార్హం.

**అధర్మం గెలిచింది: రాజగోపాల్‌రెడ్డి**

ఉప ఎన్నికల్లో అధర్మం గెలిచిందని బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చరిత్రలో లేని ఈ ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేశారన్నారు. నియోజకవర్గంలో మద్యం ఏరులై పారిందని ఆక్షేపించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నవంబర్ 3 వరకు మునుగోడులోనే ఉన్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం నాదేనని ఆయన అన్నారు.

కౌంటింగ్ పారదర్శకంగా జరుగుతుంది: సీఈవో

పోటీలో అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందునే కౌంటింగ్ ప్రక్రియ ఆలస్యం అవుతోందని సీఈవో వికాస్‌రాజ్ అన్నారు. ఫలితాల ఆలస్యంపై స్పందించిన ఆయన కౌంటింగ్ పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థుల ఏజెంట్లు ఉన్నారన్నారు. ఆర్వో సంతకం చేశాకే ఫలితాలు విడుదల చేస్తున్నామన్నారు.

**కౌంటింగ్ ఆలస్యంపై టిఆర్ఎస్ ఆగ్రహం:**

కౌంటింగ్ ఆలస్యంపై టిఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. రౌండ్ల వారీ ఫలితాల వెల్లడిలో జాప్యంపై మంత్రి జగదీష్‌రెడ్డి సీఈవోపై ఫైర్ అయ్యారు. అధికారులు గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు ఫలితాలను మీడియాకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**సీఈవోకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫోన్:**

ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫోన్ చేశారు. రౌండ్ల వారీగా మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కౌంటింగ్ స్టేషన్ వద్ద జర్నలిస్టుల ధర్నా:**

మునుగోడు ఉప ఎన్నికల కౌంటింగ్ కేంద్రం ముందు జర్నలిస్టులు ధర్నాకు దిగారు. నాలుగు రౌండ్ల ఫలితాలు వెల్లడించిన ఎన్నికల అధికారులు 5వ రౌండ్ నుండి ఫలితాలు ప్రకటించకపోవడంపై ఆందోళన చేశారు. మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని నిరసనకు దిగారు.

**కౌంటింగ్ సెంటర్ నుండి వెళ్లిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి:**

చౌటుప్పల్ మండలంలో ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తరువాత నారాయణపురం మండలంలో ఓట్ల లెక్కింపు మొదలైంది. అనుకున్నట్లుగానే చౌటుప్పల్‌లో బిజెపి అభ్యర్థి ఆధిక్యం సాధించారు. తొలి రౌండ్‌లో టిఆర్ఎస్, రెండు, మూడు, నాలుగు రౌండ్‌లలో బిజెపి ఆధిక్యం సాధించింది. నాలుగో రౌండ్‌లో చపాతి రోలర్ గుర్తుకు 104 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డి కౌంటింగ్ సెంటర్ నుండి వెళ్లిపోయారు.

**మంత్రులు ఇంచార్జిలుగా ఉన్న గ్రామాల్లో బిజెపి లీడ్:**

మంత్రి మల్లారెడ్డి ఇంచార్జిగా ఉన్న ఆరెగూడెం, రెడ్డిబావి గ్రామాల్లో బిజెపి అభ్యర్థి లీడ్‌ఖ సాధించారు. మరో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంచార్జిగా వ ్యవహరించిన లింగోజిగూడలోనూ బిజెపి అధిక్యం సాధించింది.

సిఎం కెసిఆర్ ఇంచార్జిగా ఉన్న గ్రామాల్లో టిఆర్ఎస్ ఆధిక్యం:

సిఎం కెసిఆర్ ఇంచార్జిగా ఉన్న లెంకలపల్లి, సరంపేట గ్రామాల్లో టిఆర్ఎస్‌కు 700 ఓట్ల మెజార్టీ లభించింది. ముఖ్యమంత్రి తరపున అక్కడ ప్రచార కార్యక్రమాలను ఎమ్మెల్సీ పోచంపల్లి నిర్వహించారు.

**రాబోయే రోజుల్లో మా పోరాటం కొనసాగుతుంది: రాజగోపాల్‌రెడ్డి**

రాబోయే రోజుల్లో మా పోరాటం కొనసాగుతుంది. ప్రలోభాలతో గెలిచారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారు. కమ్యూనిస్టులు కెసిఆర్‌కు అమ్ముడుపోయారు అంటూ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

**బిజెపి లీడ్:**

బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అత్తగారి గ్రామం పలివెల గ్రామంలో 400 ఓట్లకు పైగా బిజెపి లీడ్ సాధించారు. టిఆర్ఎస్ పార్టీ నుండి ఇదే గ్రామానికి ఇంచార్జిగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యవహరించారు.

**మంత్రులు ఇంచార్జిలుగా ఉన్న చోట కారు స్పీడ్‌కు బ్రేకులు:**

తొలి రౌండ్‌లో లీడ్ దక్కించుకున్న టిఆర్ఎస్ ఆ తరువాత వెనుకబడింది. రెండో రౌండ్ నుండి ఐదవ రౌండ్ వరకు బిజెపి ఆధిక్యం దక్కించుకుంది. అయితే మంత్రులు ఇంచార్జిలుగా వ్యవహరించిన మండలాల్లో బిజెపికి లీడ్ రావడం ఆశ్చర్యానికి గురి చేసింది. మంత్రి మల్లారెడ్డి ఇంచార్జిగా ఉన్న ఆరెగూడెం, కాటరేవు, రెడ్డిబావి గ్రామంలో బిజెపి ఆధిక్యంలోకి వచ్చింది. మరోవైపు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంచార్జిగా ఉన్న లింగోజిగూడెంలోనూ బిజెపినే ఆధిక్యంలోకి వచ్చింది. మరో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఇంచార్జిగా ఉన్న దేవులమ్మ నాగారంలో బిజెపి లీడ్ సాధించింది.

మూడంచెల భద్రత, సిసి కెమెరాల పర్యవేక్షణ: కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

కౌంటింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడంచెల భద్రతను మోహరించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిఆర్‌పిఎఫ్ బలగాలతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో 24 గంటల పాటు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు.

## కొండపైన భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవాలు

**యాదగిరిగుట్ట నవంబర్ 6 ప్రభాతవార్త**



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం అనంతరం కార్తిక దీపాలను వెలిగించుకున్నారు. యాదాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో పలుచోట్ల కార్తీక దీపాలు వెలిగించే ప్రత్యేక మంటపాలను ఏర్పాటు చేశారు. దీంతో ముక్కు తీర్చుకునే భక్తులు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేక మంటపంలో స్వామివారి చింతన కార్తీక దీపాలను వెలిగించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రజక సంఘం కార్యదర్శి సట్టు తిరుమలేశ కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.

## ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ద్వారా సాయం

**రాజపేట, నవంబర్ 6 ప్రభాతవార్త**



రాజపేట మండలం ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడైన రఘునాథపురం కు చెందిన గొరింకల ఉపేందర్ తండ్రి గొరింకల గణేష్ ఇటీవల మరణించగా యూనియన్ సభ్యులందరూ కలిసి గోరింకల ఉపేందర్ కి యూనియన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా యూనియన్ అధ్యక్షులైన పెంట రామకృష్ణ .క్రమశిక్షణ అధ్యక్షులైన చాట్లపల్లి సిద్దులు. యాదాద్రి బువనగిరి జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులైన పెంట రాజు. ఎలగందుల శ్రీను కుడికాల నవీన్ పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ను రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ మిగతా కార్యవర్గ సభ్యులందరూ ప్రత్యేకంగా అభినందించారు.

## జావిద్ హుస్సేన్ మరణం క్రీడాలోకానికి తీరని లోటు

**ఆత్మీయ సంస్మరణ సభలో చంద్రన్న పౌండేషన్ అధ్యక్షులు హనుమంతు వెంకటేష్ గౌడ్**

**దేవరకొండ నవంబర్ 6 ప్రభాతవార్త**




క్రికెట్ క్రీడాకారుడు ఉత్తమ ఇంగ్లీష్ కామెంటర్ జావీద్ హుస్సేన్ మరణం క్రీడాలోకానికి తీరని లోటని చంద్రన్న పౌండేషన్ అధ్యక్షులు హనుమంత్ వెంకటేష్ గౌడ్ అన్నారు, శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో దేవరకొండ పట్టణంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు, ఈనెల 26న రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన జావిద్ హుస్సేన్ చికిత్స పొందుతూ మరణించడం చాలా బాధాకరమని ఆయన ఆశయాలు, స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు, జావిద్ హుస్సేన్ వ్యక్తిత్వం గురించి ఎంత చెప్పినా ఎంతో మిగిలే ఉంటుందన్నారు, చంద్రన్న పౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్న జావీద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్నో కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వాడని, ముఖ్యంగా క్రికెట్ కోసం పరితపించేవాడని ఆయన పేర్కొన్నారు, ఇప్పుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు ,చిన్న వయసులోనే ఇంగ్లీష్ కామెంటర్ గా దేవరకొండ ప్రాంతంలో ఎంతో పేరు సంపాదించి క్రమశిక్షణ, గౌరవ మర్యాదలు ఉన్న జావిద్ హుస్సేన్ అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన ఆత్మీయ మిత్రుడని ఆయన కొనియాడారు, ఆకస్మికంగా మరణించడం జావిద్ కుటుంబానికి తీరని వేదన మిగిల్చిందని అతని ఇద్దరు ఆడపిల్లలకు చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు, మిత్రులు అండగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, అనంతరం పలువురు జావిద్ హుస్సేన్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవి నాయక్, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, కేతావత్ నవీన్, గాజుల మురళి, జావిద్ కుటుంబ సభ్యులు సలీం, జహంగీర్, రెవెన్యూ ఉద్యోగ సంఘం నాయకులు అయూబ్, హర్షద్, సిరాజ్, సత్తార్, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హనుమంతు శ్రీనివాస్ గౌడ్, శేఖర్, గోపి, ఖాజా, మోసిన్ , ప్రవీణ్ , షకీల్ , హరిదాస్ , రాములు గౌడ్, సాయి చంద్ర గౌడ్, రమేష్, మహేష్ , అన్వేష్, ప్రశాంత్, విజయ్, క్రికెట్ క్రీడాకారులు, జావిద్ మిత్రులు , తదితరులు భారీ ఎత్తున సభలో పాల్గొన్నారు,

## తెరాస శ్రేణులు సంబరాలు

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై పదివేల భారీ మెజారిటీతో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో పట్టణ కేంద్రం లో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణం లో బాణ సంచులు పేల్చి సీట్లు పంపిణీ చేసి ఘనం గా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, కౌన్సిలర్ లు బేతి రాములు, రాయపూరం నర్సింహులు, మోరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, కుండే సంపత్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, వస్పరి మల్లేశం, దింతుల ఎల్లేష్, వస్పరి బాలయ్య, పల్లె మహేష్, సంగి నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మిన్నంటిన టిఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు

**యాదగిరిగుట్ట ,నవంబర్ 6 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం సాధించడంతో టిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. యాదగిరిగుట్ట రాజాపేట మండలాల్లో టిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉత్సవంగా పాల్గొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక లెక్కింపు చివరి దశకు చేరుకోగానే టిఆర్ఎస్ విజయం ఖాయమని తెలిసి ఒకసారిగా రోడ్లపైకి వచ్చి నినాదాలు చేస్తూ ర్యాలీగా ప్రదర్శన నిర్వహించారు. టిఆర్ఎస్ జిందాబాద్, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ ఒకరిపై ఒకరు గులాలు చల్లుకుంటూ పటాకులు పేల్చి సీట్లను పంచి డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ మునుగోడు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మునుగోడు ఎన్నికలు దర్పణంగా నిలిచాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలే మరోసారి ఉప ఎన్నికల్లో విజయానికి మెట్లు అని కితాబు ఇచ్చారు. ఇప్పటికైనా ఇతర పార్టీలు విమర్శలు మానుకొని ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సమర్థించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు. రాజపేట మండలం రఘునాథపురం, బొందుగుల, రాజాపేట గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు.

## పోస్టు మాస్టర్ ఇష్టారాజ్యం..?

## సమయపాలన పాటించని వైనం....!

**పెన్‌పహాడ్ నవంబర్ 06 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లింగాల గ్రామంలో విధులు నిర్వహిస్తున్న బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పెండెం తిరపయ్య ఇష్టారాజ్యంగా వ్యహరిస్తున్నాడని సమయ పాలన పాటించడం లేదని గ్రామంలోని పలువురు ఆసరా పింఛన్ దారులు, ఉపాధి హామీ కూలీలు ఆరోపిస్తున్నారు. నెలలో ఒక్కరోజే పెన్షన్లు ఇస్తాడని లేదంటే తనకి నచ్చినప్పుడు ఇస్తాడని, కాగా ఇచ్చే ఒక్కరోజులో కూడా ఆయన ఆసరా పెన్షన్ దారులు, ఉపాధి కూలీల వద్ద ఫింగర్ ప్రింట్ తీసుకొని డబ్బులు వెంటనే ఇవ్వడం లేదని రేపు మాపు అంటూ ఇబ్బందులు పెడుతున్నాడని అదే విధంగా ఈనెల పింఛన్ దారులు, ఉపాధి హామీ కూలీల వేలిముద్రలు సేకరించి సుమారు 4 లక్షల వరకు అవినీతికి పాల్పడ్డాడని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా ప్రతి నెల ఆసరా పెన్షన్లలో ఇచ్చే 16 రూపాయలు కూడా ప్రతి రెండు నెలలకు ఇవ్వడం లేదని ప్రశ్నించినా ఫలితం లేకపోయిందని పెన్షన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గ్రామానికి చెందిన ఆసరా పెన్షన్ దారులు, ఉపాధి కూలీలు డివిజన్ పోస్టల్ సుపరిడెంట్ వెంకటేశ్వర్లుకు, హుజూర్ నగర్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సందీప్ కు, గరిడేపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ చందులాల్ కు శనివారం రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేశారు. పిర్యాదుపై ఉన్నతాదికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది దీనిపై బ్రాంచ్ పోస్టుమాస్టర్ను వివరణ కోరగాతనపై వచ్చిన ఆరోపణలు అన్ని అవాస్తవమని, పెన్షన్ ఉపాది హామీ డబ్బులోఎటువంటి అక్రమాలు జరగలేదని తనపై కావాలనే ఆరోపణలు చేస్తున్నారని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తిరపయ్య తెలిపారు.

## జాతీయ మహాసభ పోస్ట్ ఆవిష్కరణ

**నాగారం నవంబర్ 6**




ఈ నెల 12 నుండి 15 వరకు జరిగే ఎం సిపిఐ యూ జాతీయ మహాసభల పోస్టల్ నునాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో ఎంసీపీఐయూ తుంగతుర్తి ఎంసిపిఐయు డివిజన్ ఇన్చార్జి ఈదురు వీర పాపయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మేధావులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధీర్ పద్మ రత్తయ్య ముత్తయ్య వెంకటయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో టిఆర్ఎస్ పార్టీ విజయోత్సవ వేడుకలు

**నాగారం నవంబర్ 6**



మునుగోడు నియోజకవర్గం లో నిర్వహించిన బై ఎలక్షన్ లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 11వేల మెజార్టీతో విజయం సాధించగా నాగారం మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లేట్టపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ పదివేల ఓట్ల మెజార్టీతో టిఆర్ఎస్ పార్టీని గెలిపించిన మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన అన్నారు. మునుగోడు విజయంతో దేశంలో బిఆర్ఎస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండ గాని అంబయ్య, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఈదుల కిరణ్, మంచినీళ్ల మహేందర్ , కన్నెబోయిన మల్లేష్, చిరంజీవి, సర్పంచ్ లు యారాల నరసింహారెడ్డి నాగుల్ మీరా నాయకులు ఉపేందర్ మల్లేష్ రాములు అరుణ్ శ్రీకాంత్ రమేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన టీఆర్ఎస్ సంబరాలు

**పెన్‌పహాడ్ నవంబర్ 6 ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి ఆదివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో గెలుపొందడంతో మండలంలోని వివిధ గ్రామాలతొ పాటు మండల కేంద్రంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేసి భారీ ఎత్తున బాణాసంచా పేల్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాతనే అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని దానికి నిదర్శనమే ఈ గెలుపు అని అన్నారు మునుగోడు నియోజకవర్గ ప్రజలు విజ్ఞత ఉన్న వారు కాబట్టి టిఆర్ఎస్కు ఓటేసి గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షుడు ఒగ్గు గోపీ, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, పీఏ సీఎస్ డైరక్టర్ గూడెపూరి రవి,నాయకులు బొల్లెద్దు వినోద్, బంటు నారాయణ, రాజేష్, ఉపేందర్,అంజయ్య, హన్మంతు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల విజయోత్సవ ర్యాలీ

**తుంగతుర్తి ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించిన మేరకు ఆదివారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు మెయిన్ రోడ్డుపై బైక్ ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ బీజేపీ పార్టీ చివరి వరకు గెలుపు కోసం మద్యం డబ్బులతో ఓట్లను కొనేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. తెలంగాణ సమాజం కేసీఆర్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కేసీఆర్ వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారని ఈ ఉప ఎన్నిక రుజువు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కటకం వెంకటేశ్వర్లు గుండెగాని రాములు గౌడ్. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**



ఆలేరు పట్టణ కేంద్రంలో 8 వార్డు భరత్ నగర్ కు చెందిన వెంగల్ దాస్ వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి సంతోష్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆదివారం న కుటుంబానికి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాసని ఉమాకాంత్, అందే భరత్ కుమార్, కటకం బాలరాజు, బాసని ఉపేందర్, బాసని ప్రశాంత్, గుజ్జ కృష్ణ తేజ, తదితరులు పాల్గొన్నారు.